ప్రతిపక్షం

www.prathipaksham.in

ఆదివారం 02.11.2025

Published From Hyderabad

@prathipaksham

prathipaksham tv telugu

జూబ్లీహిల్స్ ఎలక్షన్ స్పెషల్

> 'ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు సన్నబియ్యం, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సాధ్యమయ్యాయి' అని గుర్తు చేశారు. 'మీ బిడ్డ నవీన్ యాదవ్‌ను గెలిపించండి. జూబ్లీహిల్స్ అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటా. వందల కోట్ల రూపాయలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. నవీన్ ద్వారా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బిల్లా రంగా ఆటోలలో తిరిగి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్ లో కొత్తగా సమస్యలు వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ మోసం చేస్తున్నాయి

- ప్రజలు వారి నిజ స్వరూపాలను గ్రహించాలి
- జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయం
- అన్న మాట ప్రకారం అజార్ కు మంత్రి పదవి
- కారు షెడ్డుకెళ్లగానే ఆటోలలో తిరుగుతున్నారు
- తిరిగి మాయమాటలు చెబుతూ వంచిస్తున్నారు
- నవీన్ యాదవ్ ను గెలిపించి అభివృద్ధికి దారులు వేయండి
- బోరబండ కార్నర్ మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, నవంబర్ 1: బీఆర్ఎస్, బీజేపీ ప్రజలను మోసం చేస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండలో శనివారం రాత్రి జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తామని గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అజారుద్దీన్‌ను మంత్రి పదవిలోకి తీసుకొచ్చామని చెప్పారు. 'కారు షెడ్డుకెళ్లిన తర్వాత ఆటోలలో తిరుగుతూ మభ్యపెడుతున్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ ఈ ప్రాంత సమస్యలను పరిష్కరించలేకపోయింది. ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి మాటలు చెబుతూ ఓట్లు అడుగుతున్నారు' అని సీఎం అన్నారు. పీజేఆర్ సేవలను గుర్తుచేసుకున్న సీఎం 'బోరబండ చౌరస్తాకు పీజేఆర్ పేరు పెడతాం. ఆయన సేవలు ప్రజలకు చిరస్మరణీయం' అని పేర్కొన్నారు. కేటీఆర్, కిషన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ బోరబండ సమస్యలను చూడలేదని, జూబ్లీహిల్స్ నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి కూడా అభివృద్ధి నిధులు తీసుకురాలేదని అన్నారు.

అమ్మాయిల సంక్షేమానికి కట్టుబడి

అమ్మాయిల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని సీఎం స్పష్టం చేశారు. 'ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు సన్నబియ్యం, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవన్నీ కాంగ్రెస్ పాలనలో సాధ్యమయ్యాయి' అని గుర్తు చేశారు. 'మీ బిడ్డ నవీన్ యాదవ్‌ను గెలిపించండి. జూబ్లీహిల్స్ అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటా. వందల కోట్ల రూపాయలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. నవీన్ ద్వారా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బిల్లా రంగా ఆటోలలో తిరిగి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్ లో కొత్తగా సమస్యలు వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. సెంటిమెంట్ పేరుతో ఓట్లు దండుకోవాలని జనం ముందుకు వస్తున్నారన్నారు. 2007 లో పీజేఆర్ ఆకస్మికంగా చనిపోతే ఏకగ్రీవంగా

మిగతా 2లో